

మీర్‌పేట్ మునిసిపల్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహిస్తున్న సీఐటీయూ నాయకులు, మునిసిపల్ కార్మికులు



బడంగ్‌పేట్‌లో కార్మికులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సబితారెడ్డి



హయత్‌నగర్‌లో జాతీయ రహదారిపైన ర్యాలీ నిర్వహిస్తున్న సీపీఐ నాయకులు



ఆటోనగర్‌లో చేపట్టిన సమ్మెలో కేసరి నర్సిరెడ్డి, కార్మికులు

పది గంటల పని విధానాన్ని రద్దు చేయాలి

- కార్మిక సంఘాల నేతల డిమాండ్
- సార్వత్రిక సమ్మె విజయవంతం

సరూర్‌నగర్, జూలై 9(ఆంధ్రజ్యోతి): ఇప్పటికే పని భారంతో సతమతమవుతున్న కార్మికులపై పది గంటల పనివిధానంతో మరింత భారం పెరగనున్నదని, ఈ దృష్ట్యా కేంద్రం వెంటనే తన నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని కార్మిక సంఘాల నేతలు డిమాండ్ చేశారు. దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా బుధవారం మీర్‌పేట్‌లో సీఐటీయూ ఆధ్వర్యంలో నిర్వహించిన నిరసన ప్రదర్శనలో ఏఐటీయూసీ, బీసీడబ్ల్యు, ఆశావర్కర్ల సం ఘం, సీపీఐ, సీపీఎం ప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. గతంలో ఉన్న 29 చట్టాలను సవరించి నాలుగు లేబర్ కోడ్‌లుగా ఏర్పాటు చేయడమంటే కార్మికుల హక్కులను కాలరాయడమేనని ఈసందర్భంగా ఆయా సంఘాల ప్రతినిధులు ఆందోళన వ్యక్తం చేశారు. పది గంటల పనిదినం కార్మికులను కష్టాలపాలు చేస్తుందని, దానిని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశా రు. కార్యక్రమంలో సీఐటీయూ బాలాపూర్ మండల కమిటీ అధ్యక్షుడు దాసరి బాబు, ఆయా సంఘాల నాయకులు జగదీశ్, నర్సింహ, చంద్రశేఖర్ రెడ్డి, రెడ్యానాయక్, యాదమ్మ, ప్రకాశ్, యాదయ్య, ధనుంజయ, విజయ, భాగ్య, వెంకయ్య, మల్లికార్జున్, శ్రీధర్, ప్రభాకర్, భారతమ్మ పాల్గొన్నారు.

సబితారెడ్డి సంఘీభావం

బడంగ్‌పేట్ మునిసిపల్ కార్యాలయం వద్ద కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన ఆందోళనకు మహేశ్వరం ఎమ్మెల్యే సబితారెడ్డి సంఘీభావం ప్రకటించారు. బుధవారం ఆమె నిరసన శిబిరాన్ని సందర్శించి కార్మికులతో మాట్లాడి వారి సమస్యలను, డిమాండ్లను తెలుసుకున్నారు. ఆమె మాట్లాడుతూ కేంద్రం ప్రవేశపెట్టిన నాలుగు లేబర్ కోడ్‌లను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.

హయత్‌నగర్, అబ్దుల్లాపూర్‌మెట్ : సార్వత్రిక సమ్మెలో భాగంగా బుధవారం హయత్‌నగర్, పెద్దఅంబర్‌పేట్, తుర్కయంజాల్, అబ్దుల్లాపూర్‌మెట్ ప్రాంతాల్లో సీఐటీయూ, ఏఐటీయూసీ ఆధ్వర్యంలో కార్మికులు రోడ్లపైకి వచ్చి రాస్తారోకో చేశారు. ఈ సందర్భంగా స్థానిక పోలీసులు వారిని అరెస్టు చేశారు. హయత్‌నగర్, అబ్దుల్లాపూర్‌మెట్ మండలశాఖ ఆధ్వర్యంలో హయత్‌నగర్ అంబేడ్కర్ విగ్రహం వద్ద రాస్తారోకో చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రవీంద్రాచారి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ఆర్థిక విధానాల వల్ల పేదరికం, అసమానతలు, ఆకలి, నిరుద్యోగం పెరుగుతున్నాయని అన్నారు. కార్యక్రమంలో సీపీఐ నాయకులు సామిడి శేఖర్‌రెడ్డి, మండల కార్యదర్శి శ్రీదేవి, హరిసింగ్ నాయక్, లక్ష్మన్, శోభర్, వంశీవర్ధన్‌రెడ్డి పాల్గొన్నారు.

పెద్దఅంబర్‌పేట్‌లో..

పెద్దఅంబర్‌పేట్‌లో విజయవాడ జాతీయ రహదారిపైన భారీ ర్యాలీ నిర్వహించి అనంతరం రాస్తారోకో చేశారు. సీఐటీయూ జిల్లా నాయకుడు ఏర్పుల నర్సింహతో పాటు ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి సుమలత, శివకుమార్, మహేష్, మైసయ్య పాల్గొన్నారు.



పెద్దఅంబర్‌పేట్‌లో విజయవాడ జాతీయ రహదారి పైన ర్యాలీ నిర్వహిస్తున్న సీఐటీయూ, సీపీఎం నాయకులు

తుర్కయంజాల్‌లో..

తుర్కయంజాల్ చౌరస్తా వద్ద అరగంట పాటు జాతీయ రహదారిపైన రాస్తారోకో నిర్వహించారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు డి. కిషన్, శివకుమార్, ఓరుగంటి యాదయ్య, ఆశీర్వాదం పాల్గొన్నారు.

సంతోష్‌నగర్ : సీఐటీయూ హైదరాబాద్ సౌత్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బుధవారం దేశవ్యాప్త సమ్మెలో భాగంగా ఐఎస్‌సదన్ చౌరస్తా నుంచి ఓవైసీ ఆస్పత్రి చౌరస్తా వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం కార్మికులతో సభను నిర్వహించారు. సభలో సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి వెంకటేష్, జిల్లా కార్యదర్శి శ్రావణ్‌కుమార్ మాట్లాడారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షురాలు మీనా, కిషన్, కోటయ్య, బాబర్‌ఖాన్, యాకూబ్, ఐద్వా నాయకులు శశికళ, లక్ష్మమ్మ, గిరిజన సంఘం నాయకులు, ఆవాజ్ కమిటీ నాయకులు పాల్గొన్నారు.



సంతోష్‌నగర్‌లోని ఓవైసీ ఆస్పత్రి చౌరస్తాలో నిర్వహించిన సభలో మాట్లాడుతున్న సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి వెంకటేష్

చంపాపేట : చంపాపేట, హస్తినాపురం డివిజన్లలో సార్వత్రిక సమ్మె విజయవంతమైంది. రంగారెడ్డి జిల్లా జీహెచ్ఎంసీ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షుడు, సీఐటీయూ ఎల్‌బీనగర్ సర్కిల్ కార్యదర్శి ఆలేటి ఎల్లయ్య ఆధ్వర్యంలో సాగర్‌రింగ్‌రోడ్ నుంచి ఎల్‌బీనగర్ చౌరస్తా వరకు కార్మికులతో భారీగా ర్యాలీ, ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.చంద్రమోహన్ మాట్లాడారు. కార్యక్రమంలో సీపీఎం, సీఐటీయూ, అంగన్‌వాడీ టీచర్లు, నాయకులు పాల్గొన్నారు.

మన్సూరాబాద్ : సీఐటీయూ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మన్సూరాబాద్ డివిజన్ పరిధి ఆటోనగర్‌లోని కంపెనీల్లో పని చేస్తున్న కార్మికులు తమ పనులను నిలిపివేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా సీఐటీయూ ఉపాధ్యక్షుడు కేసరి నర్సిరెడ్డి మాట్లాడారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు చింతపల్లి కృష్ణయ్య, సీపీఎం నాయకులు కొత్త గణేష్‌గౌడ్, తిరుమల సంధ్య, భీమనపల్లి కనకయ్య, సీహెచ్ మల్లేశం, నక్క అంజయ్య, సుందర్, దయానంద్ పాల్గొన్నారు.



సాగర్‌రింగ్‌రోడ్‌లో సార్వత్రిక సమ్మెలో పాల్గొన్న సీఐటీయూ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.చంద్రమోహన్, ఆలేటి ఎల్లయ్య

ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు వరం

- జీహెచ్ఎంసీ కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ దరిపల్లి రాజశేఖర్‌రెడ్డి



సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు అందజేస్తున్న రాజశేఖర్‌రెడ్డి

ఎల్‌బీనగర్, జూలై 9(ఆంధ్రజ్యోతి): సహాయ నిధి పథకం పేద ప్రజలకు వరమని జీహెచ్ఎంసీ కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ దరిపల్లి రాజశేఖర్‌రెడ్డి అన్నారు. కర్మన్‌ఘాట్‌కు చెందిన శరత్, శాతవాహననగర్‌కు చెందిన రమేష్, చింతలకుంటకు చెందిన లలిత్‌చౌదరి, లింగోజిగూడకు చెందిన ముద్దం వెంకటయ్య, మీర్‌పేటకు చెందిన కవిత, కర్మన్‌ఘాట్‌కు చెందిన పద్మయాదయ్యలు వివిధ అనారోగ్య సమస్యలతో బాధపడుతూ వేర్వేరు ఆస్పత్రుల్లో చికిత్స పొందారు. వారు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఆర్థిక సహాయం కోరగా స్పందించిన రాజశేఖర్‌రెడ్డి సీఎం సహాయ నిధికి దరఖాస్తు చేయించి రూ. 2,94,500ల ఆర్థిక సహాయం మంజూరు చేయించారు. బుధవారం వారికి సీఎం సహాయ నిధి చెక్కులను అందజేశారు.

రాష్ట్రంలో బీజేపీ మరింతగా బలపడటం ఖాయం



రామచందర్‌రావును శాలువాతో సన్మానిస్తున్న కార్పొరేటర్ అరుణాసురేందర్‌యాదవ్

మన్సూరాబాద్, జూలై 9(ఆంధ్రజ్యోతి): రామచందర్‌రావు నాయకత్వంలో రాష్ట్రంలో బీజేపీ మరింతగా బలపడటం ఖాయమని నాగోల్ డివిజన్ కార్పొరేటర్ చింతల అరుణాసురేందర్ యాదవ్ ధీమా వ్యక్తం చేశారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్నికైన నారపరాజు రామచందర్‌రావును ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి ఆమె శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు చింతల సురేందర్‌యాదవ్, బీజేపీ నాయకులు సిద్దాల ఐలయ్య, పంగ శ్యామ్, సంజీవరెడ్డి, మల్లేష్, ఫైనం రాజేష్, నరేందర్, ప ద్మారెడ్డి, సరస్వతి, శ్రీనివాస్, గోపాల్‌శర్మ, శివ, రాంబాబు పాల్గొన్నారు.

దశలవారీగా రోడ్ల అభివృద్ధి: అరుణ



సీసీ రోడ్డు పనులను ప్రారంభిస్తున్న కార్పొరేటర్ అరుణాసురేందర్‌యాదవ్

మన్సూరాబాద్, జూలై 9(ఆంధ్రజ్యోతి): డివిజన్ పరిధిలో అవసరమైన ప్రతీ చోట సీసీ రోడ్లను వేయించడంతో పాటు ధ్వంసమైన రోడ్లకు సైతం దశలవారీగా మరమ్మతులు చేపడతామని నాగోల్ కార్పొరేటర్ చింతల అరుణాసురేందర్‌యాదవ్ పేర్కొన్నారు. డివిజన్ పరిధిలోని బండ్లగూడ గ్రామం రేణుకాఎల్లమ్మ ఆలయం నుంచి రూ.12లక్షలతో నూతనంగా ఏర్పాటు చేయనున్న సీసీ రోడ్డు పనులను ఆమె ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించారు. కార్యక్రమంలో ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు చింతల సురేందర్‌యాదవ్, బీజేపీ నాయకులు సిద్దాల ఐలయ్య, పంగ శ్యామ్‌కుమార్, అరుణ, యాదయ్య, జగతయ్య, ప్రసాద్, నాగేష్ పాల్గొన్నారు.

రోడ్డు నిర్మాణంలో నాణ్యత పాటించాలి



సీసీ రోడ్డు పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ నవజీవన్‌రెడ్డి

వనస్థలిపురం, జూలై 9(ఆంధ్రజ్యోతి): నాణ్యతా ప్రమాణాలతో సీసీ రోడ్డు నిర్మించాలని హయత్‌నగర్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్‌రెడ్డి సంబంధిత కాంట్రాక్టర్‌కు సూచించారు. డివిజన్ పరిధిలోని శారదానగర్ కాలనీలో చేపడుతున్న సీసీ రోడ్డు పనులను ఆయన కాలనీవాసులతో కలిసి బుధవారం పరిశీలించారు. కార్యక్రమంలో వర్క్ ఇన్‌స్పెక్టర్ సురేష్, బీజేపీ హయత్‌నగర్ డివిజన్ ప్రధాన కార్యదర్శి గోవిందాచారి, కార్యదర్శి మధుసూదన్ పాల్గొన్నారు.

భూగర్భ డ్రైనేజీ పనుల పరిశీలన

వనస్థలిపురం, జూలై 9(ఆంధ్రజ్యోతి): బీఎన్‌రెడ్డినగర్ డివిజన్ శ్రీకృష్ణదేవరాయ(ఎస్‌కేడీ) నగర్‌లో చేపడుతున్న భూగర్భ డ్రైనేజీ పనులను బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు కటికరెడ్డి అరవింద్‌రెడ్డి బుధవారం కాలనీ సంక్షేమ సంఘం సభ్యులతో కలిసి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా అరవింద్‌రెడ్డి మాట్లాడుతూ భూగర్భ డ్రైనేజీ పనులను ఇటీవల ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి మంజూరు చేయగా ప్రారంభించుకోవడం జరిగిందన్నారు. డీపీఎస్ స్కూల్ వెనకాల గల పార్కులో ఓపెన్‌జిమ్, లక్ష్మీనరసింహస్వామి ఆలయం నుంచి డీపీఎస్ స్కూల్ వరకు సీసీ రోడ్డును నిర్మించాలని కాలనీవాసులు కోరగా ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి వాటి ఏర్పాటుకు కృషి చేస్తానని అరవింద్‌రెడ్డి పేర్కొన్నారు. కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సంఘం గౌరవాధ్యక్షుడు అమరేందర్‌రెడ్డి, కార్యదర్శి ఎన్.సుధాకర్‌రెడ్డి, లక్ష్మీనరసింహస్వామి ఆలయ చైర్మన్ ఆర్.సోమారెడ్డి, కార్యదర్శి ఎన్.జానకిరామారావు, కన్వీనర్ ఎం.వెంకటేశ్వరరావు, కాలనీ సభ్యులు పాల్గొన్నారు.

శివసేనకు 'చిగిరింత' సన్మానం



శివసేనారెడ్డిని సన్మానిస్తున్న పారిజాతారెడ్డి

సరూర్‌నగర్, జూలై 9(ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ రంగారెడ్డి జిల్లా ఇన్‌చార్జిగా నియమితులైన స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డిని బడంగ్‌పేట్ మాజీ మేయర్ చిగిరింత పారిజాతానర్సింహారెడ్డి బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనను శాలువాతో సత్కరించి అభినందనలు తెలియజేశారు. జిల్లాలో పార్టీ సంస్థాగత నిర్మాణానికి పటిష్ట చర్యలు తీసుకోవాలని ఆయన పారిజాతకు సూచించారు.

స్థానిక సంస్థల్లో దివ్యాంగులకు అవకాశాలు కల్పించాలి

- కార్మిక మంత్రికి దివ్యాంగుల సంఘాల నెట్‌వర్క్ వినతి



మంత్రి వివేక్‌కి వినతిపత్రం ఇస్తున్న దివ్యాంగుల సంఘాల నెట్‌వర్క్ అధ్యక్షుడు శ్రీనివాసులు

చాదర్‌ఘాట్, జూలై 9 (ఆంధ్రజ్యోతి): ఏఐసీసీ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల్లో దివ్యాంగులకు అవకాశాలు కల్పించాలని కోరుతూ దివ్యాంగుల నెట్‌వర్క్ అధ్యక్షుడు నల్గొండ శ్రీనివాసులు కార్మికశాఖ మంత్రి వివేక్ వెంకట్‌స్వామిని గురువారం కలిసి వినతిపత్రం ఇచ్చారు. మేనిఫెస్టో హామీ మేరకు ఛత్తీస్‌ఘడ్, రాజస్థాన్ రాష్ట్రాల్లో దివ్యాంగులకు స్థానిక సంస్థల్లో నామినేటెడ్ అవకాశాలు కల్పిస్తామని ప్రకటించిన విషయాన్ని ఆయన మంత్రికి గుర్తు చేశారు. ఛత్తీస్‌ఘడ్, రాజస్థాన్ తాజాగా తమిళనాడు రాష్ట్రాల్లో అధికారికంగా జారీ చేసిన గెజిట్, చట్ట సభల్లో ఆమోదం పొందిన బిల్లు పత్రాలను మంత్రికి అందజేశారు. తెలంగాణలో 21 రకాల అంగవైకల్యంతో కూడిన 20లక్షల మంది దివ్యాంగులున్నారని, దాదాపు 80లక్షల కుటుంబసభ్యుల ఓట్ల ప్రభావం ఉంటుందని ఆయన వివరించారు. వీలైనంత త్వరగా ఏఐసీసీ మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం కానీ, గెజిట్ విడుదల, చట్ట సవరణకి వెంటనే కార్యాచరణ రూపొందించుకోవాలని దివ్యాంగుల సంఘాల నెట్‌వర్క్ మంత్రికి విజ్ఞప్తి చేసింది.

పెద్దఅంబర్‌పేటలో కిలోన్నర గంజాయి పట్టివేత

- ఇద్దరు నిందితుల అరెస్టు

హయత్‌నగర్, జూలై 9(ఆంధ్రజ్యోతి): పెద్దఅంబర్‌పేటలో గంజాయి విక్రయిస్తున్నారనే సమాచారం మేరకు మహేశ్వరం ఎస్‌వోటీ పోలీసులు, హయత్‌నగర్ పోలీసులతో కలిసి దాడిచేసి ఇద్దరు స్మగ్లర్లను పట్టుకున్నారు. వారి వద్ద నుంచి కిలోన్నర గంజాయి, బైక్ స్వాధీనం చేసుకున్నారు. వారిని విచారించిన క్రమంలో మిర్యాలగూడెంకు చెందిన వెంకటేష్, మహ్మద్ వాజిద్‌ఖాన్‌లు నగరంలో ఉంటూ.. హోటల్‌లో పనిచేస్తున్నారు. ఈ క్రమంలో గంజాయికి అలవాటైన ఇద్దరూ ఇతర ప్రాంతాల నుంచి గంజాయిని సేకరించి పెద్దఅంబర్‌పేటలో అవసరమైన వారికి విక్రయిస్తున్నారు. సమాచారం అందుకున్న పోలీసులు నిందితులను అరెస్టు చేశారు.

బైరామల్‌గూడ చెరువు ఆక్రమణలను తొలగిస్తాం

- హైడ్రా కమిషనర్ రంగనాథ్

చంపాపేట, జూలై 9(ఆంధ్రజ్యోతి): చెరువును ఆక్రమించిన స్థలాలను త్వరలో స్వాధీనం చేసుకోనున్నట్లు హైడ్రా కమిషనర్ రంగనాథ్ అన్నారు. చంపాపేట డివిజన్‌లోని బైరామల్‌గూడలోని చెరువును బుధవారం రాష్ట్ర రోడ్డు డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డితో కలిసి హైడ్రా కమిషనర్ పరిశీలించారు. బైరామల్‌గూడ చెరువు స్థలం కబ్జాకు గురైనట్లు మల్‌రెడ్డి రాంరెడ్డి కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు. చెరువు పరిసరాల్లో అక్రమంగా నిర్మించిన నిర్మాణాలను త్వరితగతిన తొలగించేందుకు చర్యలు చేపట్టనున్నట్లు ఆయన అన్నారు. అన్ని శాఖల సమన్వయంతో ముందుకు సాగనున్నట్లు, ఎల్బీనగర్‌లోని మిగతా చెరువులను త్వరలో పరిశీలించనున్నట్లు కమిషనర్ తెలిపారు. ప్రస్తుత సీఎం రేవంత్‌రెడ్డి మల్కాజిగిరి ఎంపీగా ఉన్నప్పుడు చెరువును స్వయంగా పరిశీలించి కబ్జాపై చర్యలు తీసుకోవాలని అధికారులను కోరినట్లు మల్‌రెడ్డి రాంరెడ్డి పేర్కొన్నారు. స్థానిక ప్రజాప్రతినిధుల సహకారంతో బైరామల్‌గూడ చెరువు కబ్జా కాగా, హస్తినాపురం డివిజన్‌లో వందనపురి కాలనీలో చెరువు మాయమై ప్లాట్లు చేసి విక్రయించారని అన్నారు. కార్యక్రమంలో గడ్డిఅన్నారం మార్కెట్ కమిటీ డైరెక్టర్ పన్యాల జైపాల్‌రెడ్డి, కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షుడు శ్రీపాల్‌రెడ్డి, నాయకులు ఆల వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.



బైరామల్‌గూడలో ఆక్రమణలకు గురైన చెరువును పరిశీలిస్తున్న హైడ్రా కమిషనర్ రంగనాథ్, రోడ్డు డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ రాంరెడ్డి



ఆక్రమణకు గురైన లింకు రోడ్డును కొలిపిస్తున్న హైడ్రా ఇన్‌స్పెక్టర్ సైదులు, చిత్రంలో స్థానిక కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి

లింకురోడ్డు ఆక్రమణపై హైడ్రా అధికారుల తనిఖీ

మన్సూరాబాద్, జూలై 9(ఆంధ్రజ్యోతి): మన్సూరాబాద్ డివిజన్ వివేకానందనగర్‌లో లింక్ రోడ్డు ఆక్రమణపై హైడ్రా అధికారులు బుధవారం తనిఖీ చేపట్టారు. కాలనీలోని రోడ్ నంబర్1,2లకు మధ్య ఉన్న లింకు రోడ్డును నాయుడు అనే వ్యక్తి ఆక్రమించి కబ్జా చేశాడంటూ వెంటనే ఆక్రమణపై తగు చర్యలు తీసుకోవాలని కోరుతూ కాలనీవాసులంతా ఇటీవల నగరంలోని బుద్ధ భవన్‌లో గల హైడ్రా కార్యాలయంలో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు ఫిర్యాదు స్వీకరించిన అధికారులు హైడ్రా ఇన్‌స్పెక్టర్ సైదులు, సిబ్బంది, స్థానిక కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డితో బుధవారం ఆ స్థలం ఆక్రమణదారుడిగా పేర్కొంటున్న నాయుడు, కాలనీవాసులతో కలిసి పరిశీలించారు. ఇందులో భాగంగా 40 ఫీట్లుగా ఉన్న రోడ్డు 30 ఫీట్లు మాత్రమే ఉన్నట్లుగా కొలతల్లో తెలిసింది. నాయుడుతో పాటు మరికొందరు రోడ్డును ఆక్రమించినట్లు తెలుస్తోంది. ఈ సందర్భంగా హైడ్రా అధికారి సైదులు మాట్లాడుతూ సంబంధిత పత్రాలతో రెండు రోజుల్లో వివరణ ఇవ్వాలని ఆదేశించారు. ఆధారాలన్నింటిని పరిశీలించిన అనంతరం కబ్జా జరిగిన తీరును పరిశీలించి చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.

చిత్రకళతో సీతక్కకు జన్మదిన శుభాకాంక్షలు



పేపరుపై సీతక్క చిత్రపటాన్ని గీసిన ప్రముఖ చిత్రకారుడు నాగార్జునపు రాము

మన్సూరాబాద్ : రాష్ట్ర మంత్రి ధనసరి అనసూయ(సీతక్క) పుట్టినరోజును పురస్కరించుకుని బుధవారం ఎల్బీనగర్‌కు చెందిన ప్రముఖ చిత్రకారుడు నాగార్జునపు రాము పేపరుపై సీతక్క చిత్రపటాన్ని గీసి ఆమెపై ఉన్న తన అభిమానాన్ని చాటుకున్నాడు. రాము మాట్లాడుతూ నిరంతరం ప్రజా జీవితంలో ఉండే సీతక్క ప్రజా సేవలో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని కోరు తూ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.

నాదర్‌గుల్ మర్రి సోదరుల దాతృత్వం

- పబ్లిక్ రోడ్డు కోసం సొంత భూమి కేటాయింపు

సరూర్‌నగర్, జూలై 9(ఆంధ్రజ్యోతి): బడంగ్‌పేట్ కార్పొరేషన్‌లోని నాదర్‌గుల్ 8వ డివిజన్‌లోని అంబేడ్కర్‌నగర్(డీపీఎస్) రహదారి విస్తరణకు గల ఆటంకాలు తొలగిపోయాయి. స్థానిక బీజేపీ మాజీ కార్పొరేటర్లు తోట శ్రీధర్‌రెడ్డి, గూడెపు ఇంద్రసేన, నిమ్మల సునీతాశ్రీకాంత్‌గౌడ్ తదితరుల చొరవతో దివంగత మర్రి మల్లికార్జున్ రెడ్డి కుమారుడు శశాంక్‌రెడ్డి, మర్రి మధుసూదన్ రెడ్డి, జనార్ధన్‌రెడ్డి, కొండల్‌రెడ్డి సోదరులు తమ సొంత వ్యవసాయ భూమి నుంచి పది అడుగుల మేర స్థలం ఇవ్వడానికి ముందుకొచ్చారు. ఈ మేరకు బుధవారం వారు స్థలం కేటాయింపును మార్క్ చేయగా, మర్రి సోదరులతో కలిసి బీజేపీ మాజీ కార్పొరేటర్లు విస్తరణ పనులకు శ్రీకారం చుట్టారు. ప్రస్తుతం ఈ రోడ్డు కేవలం పది అడుగుల వెడల్పు మాత్రమే ఉండడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దీనిపై మీడియాలో గతంలో అనేక వార్తా కథనాలు ప్రచురితమయ్యాయి. దాంతో మాజీ కార్పొరేటర్లు భూయజమానులతో చర్చించి ఎట్టకేలకు వారిని ఒప్పించి స్థలం కే టాయించేలా చేశారు. ప్రజల ఇబ్బందులు పరిగణనలోకి తీసుకుని తమ వ్యవసాయ భూమి నుంచి రోడ్డు కోసం స్వచ్ఛందంగా స్థలం కేటాయించినట్లు ఈ సందర్భంగా జనార్దన్ రెడ్డి, శశాంక్‌రెడ్డి పేర్కొన్నారు.



రోడ్డును విస్తరిస్తున్న దృశ్యం

ఘనంగా ఏబీవీపీ ఆవిర్భావ దినోత్సవం

చాదర్‌ఘాట్, జూలై 9(ఆంధ్రజ్యోతి): జాతీయ విద్యార్థి దినోత్సవం, ఏబీవీపీ 77వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా బుధవారం సాయంత్రం ఏబీవీపీ దిల్‌సుఖ్‌నగర్ ఆధ్వర్యంలో దిల్‌సుఖ్‌నగర్‌లోని రాజీవ్‌చౌక్ చౌరస్తాలో ఏబీవీపీ జెండాను నగర కార్యదర్శి పృథ్వీ ఆవిష్కరించారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలోని యువతకు జాతీయ భావాన్ని నింపుతూ 76సంవత్సరాలుగా విద్యారంగ సమస్యల పట్ల స్థానిక సమస్యల పట్ల ఏబీవీపీ నిరంతరం ఉద్యమిస్తుందన్నారు. విద్యార్థి పరిషత్ కేవలం ధర్నాలు, రాస్తారోకోలు, ఆందోళనలే కాకుండా సమాజంలో ఎన్నో నిర్మాణాత్మకమైనటువంటి కార్యక్రమాలు చేపడుతుందన్నారు. విద్యార్థి పరిషత్ జ్ఞానం, శీలం, ఏకతా అనే మూడు జాతీయ భావ సిద్ధాంతాలతో పనిచేస్తుందన్నారు. కార్యక్రమంలో ఏబీవీపీ దిల్‌సుఖ్‌నగర్ జిల్లా కన్వీనర్ గంగాధర్, నాయకులు చంటి, ప్రవీణ్, మధు, విజయ్, రిషిత్, శివప్రసాద్, నరేష్, అనిల్ పాల్గొన్నారు.



ర్యాలీలో ఏబీవీపీ కార్యకర్తలు



బాలాపూర్ చౌరస్తాలో ర్యాలీ నిర్వహిస్తున్న ఏబీవీపీ నాయకులు, విద్యార్థులు

సరూర్‌నగర్, జూలై 9(ఆంధ్రజ్యోతి): ఏబీవీపీ ఆవిర్భావ దినోత్సవాన్ని బుధవారం జాతీయ విద్యార్థి దినోత్సవంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా బాలాపూర్ చౌరస్తాలో ఏబీవీపీ జెండాను ఆవిష్కరించి, అనంతరం విద్యార్థులతో భారీర్యాలీ నిర్వహించారు. ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సతీశ్, విద్యార్థి నాయకులు నీరజ్, యువరాజు, శివ, మధు పాల్గొన్నారు.



విద్యార్థులకు నిబంధనలను పరిచయం చేస్తున్న ఏఎస్ఐ సోమ్‌నాథ్

ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన

కొత్తపేట, జూలై 9(ఆంధ్రజ్యోతి): వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు తెలుసుకోవాలని రాచకొండ ట్రాఫిక్ ట్రెయినింగ్ ఇనిస్టిట్యూట్(టీటీఐ) ఎస్ఐ సంతోష్‌కుమార్, ఏఎస్ఐ సోమ్‌నాథ్ సూచించారు. బుధవారం వారు కుషాయిగూడ, కాప్ర, మౌలాలి, నేరేడ్‌మెట్ ప్రాంతాల్లోని 9 పాఠశాలల్లో 528 మంది విద్యార్థులకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు. విద్యార్థులకు నిబంధనలపై కరపత్రాలనూ పంపిణీ చేశారు. ప్రమాదాలను నియంత్రించడం ప్రధానమని వారు వివరించారు. బైక్ రైడర్లు హెల్మెట్ పెట్టుకోవాలని, కార్లలో వెళ్లే వారు సీట్‌బెల్టు పెట్టుకోవాలని సూచించారు.



విద్యార్థులకు నిబంధనలను పరిచయం చేస్తున్న ఇన్‌స్పెక్టర్ రాచపుడి

కొత్తపేట, జూలై 9(ఆంధ్రజ్యోతి): విద్యార్థులు ట్రాఫిక్ నిబంధనలను నిరంతరం గుర్తు చేసుకోవాలని రాచకొండ ట్రాఫిక్ ట్రెయినింగ్ ఇనిస్టిట్యూట్(టీటీఐ) ఇన్‌స్పెక్టర్ రాచపూడి తెలిపారు. బుధవారం ఎల్‌బీనగర్‌లోని బహదూర్‌గూడ జడ్పీహెచ్ఎస్ నుంచి 41మంది విద్యార్థులు రాచకొండ పిల్లల ట్రాఫిక్ శిక్షణ పార్కును సందర్శించారు. టీటీఐ అధికారులు ట్రాఫిక్ నిబంధనలపై వారికి లెక్చర్ హాల్‌లో యానిమేషన్ వీడియోలు, రైమ్స్ ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఇన్‌స్పెక్టర్ మాట్లాడుతూ పార్కులో లోపలి గోడలపై ఏర్పాటు చేసిన ట్రాఫిక్ నిబంధనల చిత్రాలను చూపుతూ పాఠశాల విద్యార్థులకు అర్థమయ్యేలా వివరించారు. కార్యక్రమంలో హీరో మోటో కార్ప్ సేఫ్టీ ట్రెయినర్ ప్రవీణ్, సిబ్బంది రమేష్ పాల్గొన్నారు.

మద్యం మత్తులో వాహనాలు నడపడం ప్రమాదకరం



మాట్లాడుతున్న టీటీఐ ఇన్‌స్పెక్టర్ ఎస్‌పీఓ అమరవర్ధన్‌రెడ్డి, ఎస్ఐ ఎస్‌పీఓ అల్లూరయ్య

కొత్తపేట, జూలై 9 (ఆంధ్రజ్యోతి) : మద్యం మత్తులో వాహనాలు నడపడం ప్రమాదకరమని మద్యం ప్రియులు గుర్తించాలని టీటీఐ ఇన్‌స్పెక్టర్ ఎస్‌పీఓ అమరవర్ధన్‌రెడ్డి, ఎస్ఐ ఎస్‌పీఓ అల్లూరయ్య సూచించారు. రాచకొండ పరిధిలో మద్యంతాగి వాహనాలు నడిపి తనిఖీల్లో పట్టుబడిన మద్యంప్రియులకు బుధవారం టీటీఐ లెక్చర్ హాల్‌లో డీడీ కౌన్సెలింగ్ నిర్వహించారు. కౌన్సెలింగ్‌కు కుటుంబ సభ్యులతో 82మంది మద్యంప్రియులు హాజరయ్యారు. మద్యంమత్తులో వాహనాలు నడిపితే ఇతరులకూ నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని వారు వివరించారు. సిబ్బంది వీడియో క్లిప్పులు ప్రదర్శించారు. వాహనాలను నడిపే వారు సురక్షితంగా గమ్యాలకు చేరుకోవాలనే తనిఖీలు నిర్వహిస్తున్నారని తెలిపారు. ప్రమాదాలు చోటు చేసుకుంటే కుటుంబ సభ్యులు ఇబ్బందులు ఎదుర్కొంటారని పేర్కొన్నారు.

ఉచిత బీపీ పరీక్షలు

చాదర్‌ఘాట్, జూలై 9(ఆంధ్రజ్యోతి): మూసారాంబాగ్ శాలివాహన నగర్ కాలనీలోని శాలివాహన మల్టీ స్పెషాల్టీ ఆస్పత్రిలో ఉచిత బీపీ పరీక్షలు నిర్వహించనున్నట్లు ఆస్పత్రి ఎండీ డాక్టర్ సతీష్ తెలిపారు. ఉదయం 7గంటల నుంచి ఎప్పుడైనా ఎవరైనా బీపీ పరీక్షలు చేయించుకోవచ్చని తెలిపారు. ఆరోగ్య పరిరక్షణ కోసం బీపీ పరీక్షలు చేయించుకుని అవసరమైన వైద్య సలహాలు పొందాలని ఆయన విజ్ఞప్తి చేశారు.